# తస్మాత్ జాగ్రత్త

## చిరుతిల్లు తింటున్నారా.. జరభద్రం..




కిరాణా దుకాణాలలో దొరుకుతున్న తినుబండారాలు

వికారాబాద్ రూరల్, జూలై 18 (ఆంధ్రప్రభ) : చిరుతిల్లు తింటున్నారా జరభద్రం... తస్మాత్ జాగ్రత్త... ప్రతి ఒక్కరూ వారి దినసరి అవసరాల కోసం గ్రామం లో గాని పట్టణంలో గానీ గల్లీలో ఉన్న కిళ్ళి కొట్టు దగ్గరికి వెళ్లడం జరుగుతుంది... అక్కడికి వెళ్లాక ఆకర్షించే, నోరూరించే మిఠాయిలు, బఠానీలు, ప్యాకెట్ చిప్స్..

- **కట్టడి చేయడం ఎలా?**

ఇలా తక్కువ ఖర్చుతో పిల్లలు పెద్దల మనసు ఆకర్షించే తినుబండారాలు గ్రామాలలో పట్టణాలలో గల్లి గల్లిలో దర్శనమిస్తున్నాయి. ప్రత్యేక ఆకర్షణతో పిల్లల నోరూరించే చిరుతిళ్లు రూ. 1 నుండి రూ. 20 ల వరకు ప్రతి ఒక్కరు నోట్లో వేసుకుంటే కరిగి పోయే చిరుతిల్లు తయారుచేసి గ్రామాలలో పట్టణాలలో భలే గిరాకీ చేసుకుంటున్న వ్యాపారులు.... వారు చేసుకునే వ్యాపారంతో వారి లాభార్జన వరకే వారు చూసుకుంటున్నారు... ఆ గల్లీ వ్యాపారి పట్టణంలోని మరో వ్యాపారి చెంత కొని వాటిని తన లాభం చూసుకొని గల్లీ దుకాణాలకి, స్కూల్, కాలేజీ, చాయ్ బాక్స్‌లలో పెట్టి విక్రయిస్తున్నారు. రెండు రోజుల క్రితం జిల్లా లోని తాండూర్ పట్టణంలో గంజాయి చాక్లెట్ లభించడం అందరిని విస్మయానికి గురిచేసింది. ఇతర రాష్ట్రాల వ్యక్తులు ప్రతి పాఠశాల, గ్రామాలలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు పైన వచ్చి వారి వ్యాపారం ముగించుకొని వెళ్లి పోతున్నారు. ఇలా ఏ చిరుతిల్లులో ఏ హానికర పదార్థాలు ఉన్నాయో పసిగట్టలేము కాబట్టి తస్మాత్ జాగ్రత్త... ఇలా ప్రతి చోట జరుగుతున్న వీటి పైన దృష్టి ఎవరు పెట్టాలి? నిఘా విభాగం, టాస్క్ ఫోర్స్, మఫ్టీ పోలీస్ లతో పాటు అదునాతన పరికరాలు వచ్చిన ఇలా ఎలా మత్తు పదార్థాలను జనాలలోకి తీసుకొస్తున్నారో... అధికారులు ఎలా కట్టడి చేస్తారో అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్న

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పల్లవి శివానంద్

వికారాబాద్ ,జూలై 18(ఆంధ్రప్రభ): ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని వికారాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాండ్ల పల్లవి శివానంద్ తెలిపారు.శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతు ఇందిరమ్మ ఇల్లు,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు రుణాలు ఇస్తున్నారని తెలిపారు.

### యాదవ్‌ల స్మశాన వాటికలో

# కడీలు వేసి భూమి కబ్జా



స్మశాన వాటికలో కడీలు వేసి కబ్జాచేసిన భూమి

శంషాబాద్ , జూలై 18 (ఆంధ్రప్రభ) : శంషాబాద్ కాముని చెరువు కట్ట వద్ద స్మశాన వాటిక భూమి కబ్జా చేశారని తహశీల్దార్‌కు యాదవ్ బస్తి వాసులు వినతి పత్రం అందజేశారు. శంషాబాద్ మున్సిపల్ పట్టణంలోని కాముని చెరువు వద్ద స్మశాన వాటిక వద్ద సర్వే నెంబర్ 193, 194లో అక్రమంగా కబ్జా చేసి కడీలు వేసి కబ్జా చేస్తున్నారని మున్సిపల్ అధికారికి, మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. 19 వ వార్డులో ఉన్న యాదవ్ బస్తీ నివాసులకు స్మశాన వాటిక 8వ వార్డులో సర్వే నెంబర్ 193, 194లో కాముని చెరువు పక్కన ఉన్నది. 1970 సంవత్సరం నుండి యాదవ్‌ల కుటుంబాలకు చెందిన సమాధులు ఉన్నాయి. కాని సిద్ధాంతి బస్తీకి చెందిన మరిజన సంఘం సభ్యులు మా పోలం ఉన్నది అని చెరువు కట్టా అనుకొని మా స్మశాన వాటిలో అక్రమంగా కడీలు వేసి రోడ్డు నిర్మాణం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కావున కడీలు వేసిన వాటిని తొలగించి రోడ్డు వేయకుండా నిలిపివేయాలని కోరడం జరిగింది. యాదవ్‌లు తదితరులు పాల్గొన్నారు.

### జగదీష్ రెడ్డిని కలిసిన

# మాజీ ఎమ్మెల్యే ఆనంద్



మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని కలిసిన వికారాబాద్ బీఆర్ఎస్ నాయకులు

వికారాబాద్,జూలై 18(ఆంధ్రప్రభ): మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని శుక్రవారం వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఆనంద్ నేతృత్వంలో నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు గోపాల్ ,మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి,మాజీ పట్టన అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి కలిశారు.ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి పార్టీ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# చేవెళ్లలో భారీ వర్షం

చేవెళ్ల,జూలై 18(ఆంధ్రప్రభ): చేవెళ్లలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. నెల రోజులుగా వర్షాలు కురవకపోవడంతో పంటలు వాడిపోవడంతో రైతులు దిగులు చెందారు. వర్షాం కురవడంతో పంటకు ప్రాణం పోసినట్లు అయిందని రైతులు చెబుతున్నారు. వర్షం కురవడంతో కంది, జొన్న, పత్తి తదితర పంటలకు ఎంతో మేలు అయిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**పబ్లిక్ నోటీసు**

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL), ఇండియన్ కంపెనీస్ యాక్ట్, 1913 క్రింద పొందుపరచబడిన ఒక కంపెనీ, భూమి పరిమాణం 2472.03 చదరపు మీటర్లు, మెదక్ జిల్లా, మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలోని Sy No.428/UU/2 వద్ద ఉంది. ఈ ఆస్తి తూర్పున 22 అడుగుల వెడల్పు గల రోడ్డు, పశ్చిమాన జాతీయ రహదారి, ఉత్తరాన మొవ్వ మురళీ కృష్ణ భూమి మరియు దక్షిణాన 22 అడుగుల వెడల్పు గల రోడ్డుతో చుట్టు ముట్టబడి ఉంది. ఈ స్థలాన్ని 20 సంవత్సరాల పాటు లీజు పెట్టుకోవాలని యోచిస్తోంది. ఆస్తి హక్కుదారులు శ్రీ మొవ్వా మురళీ కృష్ణ S/o మోవ్వా శ్రీనివాసరావు, ఇంటి పేర్ల 14-1-117, శ్రీరామ్ నగర్, జి.టి.సి. రోడ్, పొన్నూర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522 124 వద్ద నివసిస్తున్నారు. ఈ స్థలాన్ని BPCL కు 20 సంవత్సరాల కాలానికి లీజు ఇవ్వాలని ఆఫర్ చేస్తున్నారు. ఈ ప్రదేశం పై శ్రీ మొవ్వా మురళీ కృష్ణ S/o మొవ్వా శ్రీనివాసరావు గారు కాకుండా మరే ఎవరైనా హక్కులు లేదా కోర్టు వాదనలు ఉంటే, వారు ఈ ప్రకటన విడుదలైన తేదీ నంచి 10 రోజుల్లో BPCL కు క్రింది చిరునామాకు తెలియజేయాలని కోరబడుతున్నారు.

**టెరిటరీ మేనేజర్.**
**BPCL రిటైల్ టెరిటరీ కార్యాలయం.**
**H. నెం. 6-135/1 & 2**
**1వ అంతస్తు, GN కాంప్లెక్స్, ఆర్యనగర్**
**హైదరాబాద్ రోడ్, నిజామాబాద్- 503230**

# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో బోనాల సంబరాలు

శంకర్‌పల్లి, జూలై 18(ఆంధ్రప్రభ): శంకర్‌పల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఆషాఢ మాసం బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు బోనాల ఎత్తుకొని పోతురాజుల ముందు నడవగా సంబరాలను చేపట్టారు. ఈసందర్భంగా పాఠశాల పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సంస్కృతి సాంప్రదాయాలను 10 కాలాలపాటు కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం అభిప్రాయపడింది.




బోనాలతో విద్యార్థులు

# డాక్టర్ దివ్యశ్రీకి ఉత్తమ సేవా అవార్డు అందజేత

- **జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు**

శంషాబాద్ , జూలై 18 (ఆంధ్రప్రభ): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ దివ్యశ్రీ ఉత్తమ సేవలు అందిస్తున్న రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు అవార్డులు అందించారు. గురువారం హైదరాబాద్ కామినేని మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ దివ్యశ్రీకి ఉత్తమ సేవా పురస్కారాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు అందజేశారు. అనంతరం డాక్టర్ దివ్యశ్రీకి, హెచ్ఈవో శ్రీనివాసులు, డాక్టర్ అమిత్‌లకు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ప్రశంసా పత్రం మోమెంటో అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సమిక్షృష్టితోనే అనుకున్న మేర లక్ష్యాన్ని సాధించి అవార్డులు, మెరుగైన సేవాలు అందుకున్న డాక్టర్లుకు అవార్డులు రావడం హర్షం వ్యక్తం చేసి వైద్యాధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏవో షఫి డెమో అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారి అక్రమ్, పూనమ్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ దివ్యశ్రీ ఉత్తమ సేవా అవార్డు అందజేస్తున్న జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు

# చిత్తడిగా మారిన మీరాపూర్ దర్గా రోడ్డు



వర్షానికి గుంతల మయంగా మారిన మీరాపూర్ దర్గా రోడ్డు

షాబాద్, జూలై 18(ఆంధ్రప్రభ) : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి షాబాద్ మండల పరిధిలోని మీరాపూర్ దర్గా రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. చాలాకాలంగా మరమ్మతులు చేయకపోవడం వలన రోడ్డు గుంతలమయంగా మారిందని వాహన దారులు పేర్కొన్నారు. నిత్యం వచ్చే భక్తులకు వర్షం కురవడంతో ఇబ్బందిగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. గతకొన్ని సంవత్సరాలుగా ఈ రోడ్డును మరమ్మత్తులు చేయకపోవడం వలన ఇక్కడికి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కోవడం తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధితాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని మీరాపూర్ దర్గా భక్తులు కోరుతున్నారు.

# చేవెళ్ల ఎస్సీ వసతి గృహాల్లోకి వర్షం నీరు



వర్షం నీరు

చేవెళ్ల రూరల్, జూలై 18(ఆంధ్రప్రభ) : చేవెళ్లలోని ఎస్సీ బాలుర వసతి గృహం (హాస్టల్) నీట మునిగింది. శుక్రవారం కురిసిన వర్షానికి నీరు నిండడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుగా ఎత్తుగా ఉండడంతో బయటనీరు కూడా హాస్టల్లోకి చేరి మోకాలి లోతుగా నీరు నిండింది. అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు, సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

సమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరి యు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-జులై-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942515816 | కప్పల కె మోహన్ రావు |
| 2 | జూబ్లీహిల్స్ | 103942515892 | కేతావత్ సంగీత |
| 3 | జూబ్లీహిల్స్ | 103942515600 | ప్రియాంక మాథె |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్